# "ఐ వాంట్ మై సన్ బాక్, ఎ మదర్స్ క్రై"

ఒక సాంఘిక సమస్యను కల్పనలో మలచి, ఒక కథానికగా కాని, ఒక నవలా రూపంలో కాని చదువరులకు అందజేయడం అనేది, సాహితీ ప్రపంచంలో సాధారణమయిన ప్రక్రియ. పాఠకుని మనసులో, చదివిన సమస్య గురించి ఏం చెయ్యగలం అనే ప్రశ్న ఉద్భవించడం కూడా అతి సహజం. అటువంటి ఆలోచనను రేకెత్తించి పుస్తకం డా. ఉమ ఇయ్యుణ్ణి "ఐ వాంట్ మై సన్ బాక్, ఎ మదర్స్ క్రై". అమెరికాలో ఒక చిన్న వూరిలో చక్కని జీవితం గడుపుతున్న ఒక డాక్టరు, అతని భార్య, ఇద్దరు పిల్లల కథ ఇది. ఎంతో ముచ్చటగా ఉన్న కుటుంబం, పెద్దకొడుకుకి మానసిక వ్యాధి అని తెలిశాక పడిన ఆవేదన, అతని చికిత్సకోసం ఆకుటుంబం పడిన అగచాట్లు. అన్ని రంగాలలోను అత్యధిక అభివృద్ధి చెందిన అమెరికాలో మానసిక రుగ్మతకు సరి అయిన సదుపాయాలు లేకపోవడం శోచనీయం, ఈ సత్యాలన్నీ కూడా అనుభవించిన వారికి తప్ప ఇంకెవరికీ అర్థం కాక పోవడం కూడా ఈ నవలలో వ్యక్తీకరింప బడ్డాయి.

ఈ పుస్తకం చదివాక, మనల్ని మనం ప్రశ్నించుకోవాలి...మనం ఏం చెయ్యగలం? ముందుగా ఈ సమస్యలకు వొనరులెక్కడ? పరిధిలేని ఆర్థిక వత్తిడి కల్పించే గ్రూప్ హోంలు, కనీసపు ఖర్చులుకూడా భరించని ఇన్శ్యూరెన్సు సమస్యలు ఇవన్నీ ఊహకు కూడా అందని మనోవేదనలు. మనం ఏం చెయ్యగలం? కనీసం ఒక్కరోజు, వారంలోకాని, నెలకొకసారి కాని ఈ కుటుంబాలకి "మేం ఉన్నాంసుమా" అని చెప్పగలమా?

వారిని సఘంలో చిన్న చూపు చూడకుండా మనోధైర్యాన్ని కల్పించగలమా? అప్పుడే మన మాన్వత్వానికో సార్థకత. ఈ పుస్తకం చదివి కనీసం ఒక్క వ్యక్తికి చేయూతనివ్వగలిగితే మన సంస్కారానికీ మన సంస్కృతికీ విలువను ఆపాదించినవారమవుతాము.

-- శ్రీనివాస్ సాగరం